క్లుప్తంగా

ఏపీజీవీబీ సేవలను వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మేనేజర్ సౌజన్య

రాయపర్తి : మండలకేంద్రంలోని ఏపీజీవీబ్యాంక్ అందించే సేవలను వినియోగించుకోవాలని ఏపీజీవీబీ ఎఫ్ఎల్‌సీ ఎం.ప్రేమ్‌కుమార్, మేనేజర్ సౌజన్య కోరారు. బుధవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో నాబార్డు ఆర్థిక సౌజన్యంతో ఏపీజీవీబీ రాయపర్తి బ్రాంచ్ ఆధ్వర్యంలో జన సురక్ష పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఖాతాదారుడు జన సురక్ష పథకాలైన జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాలలో చేరాలన్నారు. బ్యాంక్ అందించే వ్యవసాయ పంట రుణాలు, ఎస్‌హెచ్‌జీ రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా వడ్డీ రాయితీ వస్తుందన్నారు. సైబర్ నేరాలపై ఖతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికి తమ వ్యక్తిగత ఖాతా వివరాలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదె హేమలతారవీందర్‌రెడ్డి, అకౌంటెంట్ నాగశ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ బోర్డుల ఏర్పాటు

పర్వతగిరి : మండలంలోని గుంటూరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నోడల్ అధికారి జి.లింగారెడ్డి, సర్పంచ్ రేణుకనాగయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రీన్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలో బోధించేందుకు గ్రీన్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

'సఖి' సేవలను సద్వినియోగం చేసుకోండి



ఐనవోలు : బాధిత మహిళలు సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి సెంటర్ కేస్ వర్కర్ హరిత, పారామెడికల్ సరిత సూచించారు. బుధవారం మండలంలోని పంథిని గ్రామంలో సఖి కేంద్రం అందించే సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిత, సరిత మాట్లాడుతూ.. మహిళలు, బాలికల హక్కులను, రక్షణ చట్టాల గురించి వివరించారు. పోక్సో యాక్ట్, బాల్య వివాహ నిషేధిత చట్టాలపై వివరంగా తెలియజేశారు. సఖి సెంటర్‌లో బాధిత మహిళలకు అందించే సేవల గురించి అవగాహన కల్పించారు. బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, సోషల్ మీడియా ద్వారా ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, అక్రమ రవాణాపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాధిత మహిళలకు సహాయం అందించడానికి సఖి కేంద్రం సిద్ధంగా ఉంటుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న సఖి సెంటర్‌లో కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, పోలీస్, న్యాయ సహాయం బాధిత మహిళలకు ఉచితంగా అందించబడుతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో మహిళా హెల్ప్‌లైన్ 181, 0870-2452112లకు ఫోన్‌చేయాలని, సత్వరమే సహాయం అందుతుందని చెప్పారు. సఖి కేంద్రం 24గంటలు పనిచేస్తుందని, బాధిత మహిళలు ఏ సమయంలోనైనా సఖి కేంద్రాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలు

హసన్‌పర్తి : ప్రాజెక్ట్ జీఆర్ఎల్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అవేర్‌నెస్‌లో భాగంగా హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో మహిళలకు బుధవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, పారా మెడికల్ బృంద సభ్యులు ప్రెసిల్లా నిస్సిజవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనంద్, స్థానికులు చింత శ్రీనివాస్, పొన్నాల రఘు, పొన్నాల కిరణ్, తెట్టె కుమారస్వామి, భాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ

మామునూరు: ఖిలా వరంగల్ మండలం పరిధిలో బొల్లికుంట, వసంతాపూర్ గ్రామాల్లో వినాయక మాక్స్ సొసైటీ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ, పోలీస్, కోఆపరేటివ్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని అధికారులు పరిశీలించారు. తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల సొసైటీ వైస్ చైర్మన్ సోల్తీ భూమాత, ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, నోడల్ ఆఫీసర్ జ్యోతి, ఎస్సై కృష్ణవేణి, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం

- జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్
- ముగిసిన సీఎం కప్–2023 క్రీడలు



దుగ్గొండి: విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు



ఖానాపురం: విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

దుగ్గొండి : గ్రామాల్లో కనుమరుగవుతున్న క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్–2023 పేరిట క్రీడలు నిర్వహించిందని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలో మూడు రోజులుగా నిర్వహించిన క్రీడలు బుధవారం ముగిశాయి. విజేతలకు ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్, తహసీల్దార్ సంపత్, ఎంపీఓ శ్రీధర్, ఎంఈఓ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కాట్ల భద్రయ్య, కురోజు దేవేందర్, పిండి కుమారస్వామి, జగన్, సుమన్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

నెక్కొండ : క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మండల స్థాయి క్రీడల చైర్మన్ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో క్రీడా పోటీల ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో కబడ్డీ ప్రథమ బహుమతి (అలంకానిపేట), ద్వితీయ (తోపనపల్లి), వాలీబాల్ పురుషుల విభాగంలో ప్రథమ (పెద్దకొర్పోలు), ద్వితీయ (సూరిపెల్లి), మహిళల విభాగంలో ప్రథమ (సూరిపెల్లి), ద్వితీయ (నెక్కొండ), పురుషుల విభాగంలో ఖోఖో ప్రథమ (సూరిపెల్లి), ద్వితీయ (నెక్కొండ), మహిళల విభాగంలో ప్రథమ (సూరిపెల్లి), ద్వితీయ (చిన్నకొర్పోలు) లతోపాటు పలువురు రన్నింగ్ పోటీల్లో ప్రతిభ చాటారన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందించారు. ఈ సమావేశంలో క్రీడల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, సభ్యులు సరోజ, డీఎస్.వెంకన్న, రత్నమాల, జానీపాషా, పీఈటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండలో..

తోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఎస్సై దేవేందర్, ఎంపీటీసీ మాడుగుల రాజు, సాయిలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్–2023 మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లూనావత్ కమలపంతులు మాట్లాడుతూ.. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పర్, తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సం

ఖానాపురంలో..

ఖానాపురం : క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ స్కూల్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ క్రీడలు బుధవారం ముగిశాయి.అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమణవాణి, సర్పంచ్ గొర్రె కవితారవి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, మండల కోఆప్షన్ సభ్యుడే మస్తాన్, హెచ్ఎం మంజుల, భూస అశోక్‌యాదవ్, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పేరు తీసుకు రావాలి

సంగెం : రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో సంగెం మండలానికి గుర్తింపు తీసుకువచ్చేలా క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని ఎంపీపీ కళావతి పిలుపునిచ్చారు. మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, రంగరాజు నర్సింహస్వామి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ కొమురయ్య, ఎంఈఓ విజయ్‌కుమార్, ఎస్సై భరత్ నాయకులు దిలీప్‌రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



సంగెంలో..

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

వర్ధన్నపేట : గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సీఎం కప్–2023 నిర్వహించినట్లు ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. బుధవారం క్రీడల ముగింపు సందర్భంగా మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయిలో విజేతలైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామారావు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఏపీఎం వేణు, పీఈటీ వీరస్వామి, యువకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

నల్లబెల్లి : క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపీడీఓ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చి మండలానికి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలను అభినందిస్తూ మెరిట్ పత్రాలను అందించారు. అనంతరం క్రీడోత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేసిన పలువురిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నైనాల నగేష్, కారుణ్య జ్యోతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి, కరస్పాండెంట్ మరియదాస్, నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, నానబోయిన రాజారాం, నూనావత్ వెంకన్న, దామ సాంబయ్య, పీడీలు పాల్గొన్నారు.



నల్లబెల్లి: పత్రాలు అందజేస్తున్న అధికారులు



వర్ధన్నపేట: క్రీడాకారులతో ఎస్సై రామారావు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, ఎంపీఓ శ్రీనివాస్‌రాజ్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, ఎస్సై తోట మహేందర్, శ్రీధర్‌రెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కేసీఆర్ కప్ క్రీడ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంస పత్రం, షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సురేందర్‌రావు, ఎంపీడీఓ కిషన్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సై బండారి రాజు, రామచంద్రారెడ్డి, కృష్ణమూర్తి, ఎంపీఓ రామ్మోహన్, ఏపీఎం అశోక్‌గౌడ్, ఏపీఓ కుమార్, రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతతోనే ఆరోగ్యం



సంగెం : పరిసరాల శుభ్రతతోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు అన్నారు. బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో మురుగు కాల్వల శుభ్రం, నీటి నిల్వ లేకుండా చర్యలు తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి

దామెర : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీఓ కుసుమ నాగరాజు బుధవారం సూచించారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. ఈ నెల 17నుంచి 23 వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని వీధులతో పాటు ఇళ్లల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, కారోబార్ మాదారపు బొబ్బిలి, జీపీ సిబ్బంది ఉన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు



వర్ధన్నపేట : రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. బుధవారం వర్ధన్నపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పచ్చిరొట్ట విత్తనాలు వర్ధన్నపేట, ఇల్లంద అగ్రోస్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక్కో కేంద్రంలో ప్రస్తుతం 850 క్వింటాళ్లు కేటాయించామన్నారు. ఈ విత్తనాలు ఆన్‌లైన్ పద్ధతిలో రైతులకు పంపిణీ చేస్తామని అన్నారు. ఏడీఏ సురేష్‌కుమార్, ఏఓ రాంనర్సయ్య, ఏఈఓ మౌనిక, రైతులు ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు



బ్యాగ్ అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

నర్సంపేట : నర్సంపేట డిపోకు చెందిన సూపర్ లగ్జరీ టీఎస్ 03జెడ్ 478బస్సులో రూ.70వేల విలువైన ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడు పాక విశాల్ మరచిపోయాడు. కాగా డ్రైవర్ బాలగాని వెంకన్న గౌడ్ కాజీపేట బస్టాండ్‌లో అధికారులకు బుధవారం అందజేశారు. అలాగే ఎక్స్‌ప్రెస్ టీఎస్ 24జెడ్ 0019నంబర్ గల బస్సులో రూ.6వేల విలువ గల ఎల్ఈడీ బల్బులు కండక్టర్ గుండెకారి శంకరయ్య డిపోలో అధికారులకు అందజేసి తమ నిజాయితీ చాటుకున్నారు. దీంతో పలువురు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ బల్గూరి వీరారెడ్డి, డీసీ భద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజేందర్

వర్ధన్నపేట : గొల్ల కురుమలకు ప్రభుత్వం అందజేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ విధి విధానాలపై బుధవారం చెన్నారం గ్రామంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు అధ్యక్షతన పశు వైద్యాధికారి రాజేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీకి అర్హులైన లబ్ధిదారులు ప్రతీ ఒక్కరు డీడీలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాల్లో గొర్రెల పంపిణీ ఉంటుందన్నారు. ఇందుకు లబ్ధిదారులు సన్నద్ధం కావాలని కోరారు. అనంతరం లబ్ధిదారుల సందేహాలకు డాక్టర్ రాజేందర్ సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, సర్పంచ్ పానుగోటి భాస్కర్‌రావు, ఎల్ఎస్ఏ ధనలక్ష్మి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షురాలు స్వర్ణకు సన్మానం



సంగెం: ఎర్రబెల్లి స్వర్ణకు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఇనగాల తదితరులు



నర్సంపేట రూరల్: ఎర్రబెల్లి స్వర్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ బాధ్యులు

నర్సంపేట రూరల్ : డీసీసీ ప్రెసిడెంట్‌గా ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావును అధిష్టానం నిర్ణయించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పీసీసీ సభ్యులు రవళిరెడ్డి, పార్టీ నాయకులు మంతెన సునీత, జిల్లా జనరల్ సెక్రటరీ మహేంద్ర, మండలాల అధ్యక్షురాలు మాలతి సంధ్య, సువర్ణలు మర్యాద పూర్వకంగా ఎర్రబెల్లి స్వర్ణను కలిసి పూలబొకే అందించి, సన్మానించారు. ఈసందర్భంగా కర్నాటి పార్వతమ్మ మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు సముచిత స్థానాలను అందించడం జరుగుతుందని కొనియాడారు.

సన్మానం

సంగెం : కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం హనుమకొండలోని స్వర్ణ నివాసంలో కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి కలుసుకుని పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, నాయకులు జనగాం రమేస్, విలాసాగరం వెంకటేశ్వర్లు, రావుల భూపాల్‌రెడ్డి, పులి సాంబయ్య, గుళ్లపల్లి చంద్రశేఖర్ గుండేటి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణను మర్యాదపూర్వకంగా బుధవారం కలిసినట్లు మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, కుందూరు విక్రమ్‌రెడ్డి, గుగులోత్ శ్రీనివాస్, చిన్న పాక ఎల్లయ్య, చిర్ర మల్లయ్య, మచ్చ నీలయ్య, గుడి రామచంద్రారెడ్డి, వల్లపు కుమార్, ఇల్లందుల భగవాన్, మచ్చ రమేష్, బన్నా, కుంట రాజు, ఐత సాంబయ్య, ఐత ఉప్పలయ్య, నాగేశ్వర్‌రావు, మూనావత్ రవి, మూనావత్ వెంకట్ తదితరులు కలిసినట్లు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



రాయపర్తి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన ఎనబోతుల అజయ్ ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతిచెందాడు. కాగా అజయ్‌తో కలిసి చదివిన 2002–2003 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.65వేల ఆర్థిక సాయం అందించారు.సీహెచ్ విజయ, జి.అనిత, ఎన్.సంధ్యారాణి, జి.మంజుల, ఎన్.సురేష్, బి.రాజేష్, ఆర్.రాజు, సీహెచ్.రాజు, కె.రాజు, జి.యాకయ్య, రవి, ఎస్.రవీందర్, ఆర్.విష్ణు, మధు తదితరులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని పర్శనాయక్‌తండా, చంద్రయ్యపల్లి గ్రామ శివారులోని బుచ్చినాయక్ తండా గ్రామాల్లో గుడుంబా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు బుధవారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో పది లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోని వంద లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు నర్సంపేట రూరల్ సీఐ అజ్మీరా సురేష్, ఎక్సైజ్ ఎస్సై రాధాకృష్ణ తెలిపారు. నిషేధిత గుడుంబాను ఎవరైనా తయారు చేసిన, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘన నివాళి

పరకాల : నక్సలైట్ల చేతిలో హత్యచేయబడ్డ ఏబీవీపీ సీనియర్ నాయకుడు దగ్గు వెంకన్న 32వ వర్ధంతిని ఏబీవీపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శక్తిస్థల్ వద్ద వెంకన్న చిత్రపటానికి బీజేపీ, ఏబీవీపీ, బీజేవైఎం నాయకులతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకన్నను ఆనాడు నక్సలైట్‌లు కాల్చిచంపి అన్యాయంగా పొట్టనపెట్టుకున్నారని, ఆయన ఆశయ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, బీజేపీ కౌన్సిలర్స్ ఆర్‌పీ జయంత్‌లాల్, బెజ్జంకి పూర్ణచారి, నాయకులు కోడెల లింగమూర్తి, భాస్కరాచారి, పావుశెట్టి శ్రీనివాస్, దంచనాల సత్యం, సూర రాజేందర్, కుక్కల విజయ్, కానుగుల గోపినాథ్, గంధ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాగెల్లి రంజిత్ ఉన్నారు.

రైతు సంక్షేమానికి కొనుగోలు కేంద్రాలు



నల్లబెల్లి: రాంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేష్



నర్సంపేట రూరల్: మహేశ్వరంలో..

నల్లబెల్లి : రైతుల సంక్షేమం కోసమే కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి, ఏపీఎం సునీత, ఏఈఓ మహేందర్, నాయకులు విడియాల ప్రభాకర్, కట్టెకోళ్ల సోమన్న, జలగం అరుణ్, మార్తినేని వెంకన్న, తీగల లక్ష్మణ్ రావు, ప్రసన్న వీఓ అధ్యక్షురాలు సురినేని అరుణ, గుజ్జ భారతమ్మ, పానుగోటి సుకన్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ఐకేపీ కేంద్రాలలో అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజుకుమార్, ఎంపీటీసీ అరుణ, బండి కల్పన, శిరీష, బాబు, రమాదేవి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ మోతె కళావతి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యం మద్దతు ధర రూ.2,060, కామన్ గ్రేడ్ రూ.2,040 కల్పిస్తుందన్నారు. రైతులు తేమ శాతం 17 లోబడి ఉండే విధంగా కల్లాల వద్దనే ఆరబోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ మాడ్గుల కవిత, ఎంపీడీఓ శ్రీనివాసరావు, నయాబ్ తహసీల్దార్ ఉమారాణి, ఆర్ఐ రజాక్, రైతు బంధు కోఆర్డినేటర్ మోతె జయపాల్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం మహేందర్, ఏఈఓ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా మొరం తవ్వకాలు



సంగెం : గ్రామపంచాయతీ అనుమతి లేకుండా చింతలపల్లి తాళ్లచెరువులో మంగళవారం రాత్రి అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్నారు. విషయం తెలుసుకుని సర్పంచ్ ఇండ్ల రవికుమార్ పలువురు మత్స్యకారులు, రైతులు ఘటన ప్రాంతానికి వెళ్లి మొరం తవ్వకాలు వద్దని గుంతలు తీస్తే మత్స్యకారులు చేపలు పట్టే సమయంతో మృత్యువాత పడుతున్నారని కోరారు. దీనికి వారు రాక్ కన్‌స్ట్రక్షన్ పేర ఐబీ ఈఈ సునీత జారీ చేసినట్లు జిరాక్స్ కాపీ చూపించారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఎలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మొరం తవ్వకాలు నిలిపి వేయాలని పట్టుబట్టి 100కు డయల్ చేయడంతో పోలీసులు చేరుకుని అక్కడ మొరం తోడుతున్న ప్రొక్లెయినర్‌ని, మిగిలిన టిప్పర్లను వదిలివేసి కేవలం రెండు టిప్పర్లను మాత్రమే పోలీస్‌స్టేషన్‌కు తరలించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విషయంపై ఎస్సై భరత్‌ను వివరణ కోరగా అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు తెలిపారు.